### జాతీయ స్థాయి పోటీల్లో

# వి.ఆర్.సిద్ధార్థ విద్యార్థి హవా

**కానూరు, న్యూస్‌టుడే :** జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక సాంస్కృతిక విభాగంలో కానూరు వి.ఆర్.సిద్ధార్థ కంప్యూటర్ సైన్స్ విద్యార్థి వీరమాచనేని యుగంధర్ సత్తాచాటాడు. ఇతను సమర్పించిన క్లౌడ్ కంప్యూటింగ్ జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. జైగేట్ 2012 పేరుతో జరిగిన సాంకేతిక పోటీలలో సత్తా చాటడంతో కంప్యూటర్ విభాగాధిపతి శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ మోహనరావు, వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, యుగంధర్‌ని అభినందించారు.

**విజ్ఞాన గని ఈ యుగంధర్..** యుగంధర్ బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. గత సంవత్సరం ఇతను రూపొందించిన 'నెట్‌బడి డాట్ ఇన్' ప్రాచుర్యం పొందింది . ఈ కథనాన్ని 'ఈనాడు' గతంలోనే ప్రచురించింది. ఆ స్ఫూర్తితో ఇతను మరిన్ని పరిశోధనలపై దృష్టి సారించి ముందుకు వెళ్తున్నాడు.